పెందుర్తి ఎమ్మెల్యేను కలసిన ఈఓ

విశాలాంధ్ర - సింహాచలం: జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబుని మర్యాద పూర్వకంగా సింహాచలం దేవస్థానం ఈవో త్రినాధరావు కలిశారు. పిదప సింహాచలం దేవస్థానం ఆలయ వేద పండితులతో ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థ ప్రసాదం, వారి చిత్ర పటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ ఆనంద్ కుమార్, విక్రమ్, నాయుడు పాల్గొన్నారు.

భోగాపురంలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం....!

విశాలాంధ్ర - పీఎం పాలెం: విశాఖ సమీపాన భోగా పురంలో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మిస్తున్నారు. తాజాగా, అక్కడ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మాణం చేపడతామని ఆంధ్ర క్రికెట్ అకాడమీ ఛైర్మన్, విజయ వాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రకటించారు. ఆదివారం భోగాపురంలో స్టేడియం నిర్మాణ స్థలాన్ని ఏసీఏ సభ్యులతో కలిసి ఛైర్మన్ పరిశీలించారు. భోగా పురంలో క్రికెట్ స్టేడియం నిర్మాణం చేపడుతున్నామని ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని ప్రకటన చేశారు. ఎయిర్ పోర్ట్ దగ్గరలో ఈ స్టేడియం నిర్మిస్తున్నట్లు చెప్పారు. రాజధాని అమరావతితో పాటు విశాఖ అభివృద్ధి సమాంతరంగా జరుగుతుందని అన్నారు. ఆదివారం ఉదయం విశాఖ నుంచి విజయవాడకు కొత్తగా రెండు విమాన సర్వీసులను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన వైజాగ్ నుంచి అమరావతికి వచ్చే వ్యాపారస్తులకు, ప్రజలకు ఈ సర్వీస్ చాలా ప్రయో జనంగా ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి, ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో రాష్ట్రం ప్రగతి పథంలో నడుస్తోందని ఎంపీ కేశినేని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి కొత్త విమాన సర్వీసులు తీసుకురావడానికి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఎంతగానో కృషి చేస్తున్నారని కొనియాడారు. కాగా, ఇప్పటికే విశాఖలో టీసీఎస్‌లు సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చిన విషయం తెలిసిందే. వాస్తవానికి గత వైసీపీ ప్రభుత్వ హయాంలోనే భోగాపురంలో క్రికెట్ స్టేడియం నిర్మాణ చేపడతారనే ప్రచారం సాగింది. ఆధునిక వసతులతో కూడిన భారీ స్టేడియం నిర్మాణానికి భూమి కేటాయిం చాలనే ప్రతిపాదన తెరపైకి వచ్చింది. ప్రపంచ స్థాయి స్టేడియం 300 ఎకరాల్లో నిర్మిస్తామని జగన్ ప్రకటిం చారు. దీనికి భోగాపురంలో నిర్మిస్తున్న అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపాన స్థలం ఎంపిక చేసినట్టుగా ప్రచారం జరిగింది. ప్రస్తుతం స్టేడియం నిర్మాణంపై ఏసీఏ ఛైర్మన్ ప్రకటన చేయడంతో త్వరలోనే ఇది కార్యరూపం దాల్చే అవకాశం ఉంది. కాగా, ప్రస్తుతం విశాఖ నగరం నడిబొడ్డున మధురవాడ సమీపంలో మొత్తం 24 ఎకరాల్లో ఏసీఏ-వీడీసీఏ స్టేడియం జాతీయ రహదారికి ఆనుకుని ఉంది. అక్కడ అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహిం చినప్పుడు ట్రాఫిక్ జామ్ అవుతోంది. భోగాపురంలో అత్యా ధునిక ప్రమాణాలతో అంతర్జాతీయ గ్రీన్ ఫీల్డ్ విమానా శ్రయ నిర్మాణ జరుగుతోంది. దీంతో పలు దేశాలకు ఇక్కడ నుంచి నేరుగా విమాన సర్వీసులు అందుబాటులోకి వస్తాయి. ఈ నేపథ్యంలో దానికి సమీపంలో అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం ఉంటే మ్యాచ్‌ల నిర్వహణ సమయంలో ఆటగాళ్లకు మరింత సౌకర్యవంతంగా ఉంటుందని భావిస్తున్నారు.

పాతుకు పోయారు...!

- ఏయూ దూరవిద్యా కేంద్రంలో ఏళ్ల తరబడి ఒకే చోట విధులు
- విద్యార్థుల నుంచి అక్రమ వసూళ్ల పర్వం

విశాలాంధ్ర - విశాఖపట్నం: ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఏళ్ల తరబడి ఒకే విభాగంలో కొంతమంది సిబ్బంది పాతుకు పోయారు. సాధారణంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో ఒక విభాగంలో ఐదేళ్లకి మించి సిబ్బందిని కొనసాగనివ్వరు. విశ్వవిద్యాలయాల్లో కూడా ఇదే నిబంధన వర్తిస్తుంది. కానీ ఆంధ్ర యూనివర్సిటీలో మాత్రం దీనికి భిన్నంగా కొంతమంది సిబ్బంది ఏళ్ల తరబడి ఒకే విభాగంలో కొనసాగుతున్నారు. ముఖ్యంగా ఏయూ దూరవిద్య కేంద్రంలో పదేళ్లకు పైగా కొంతమంది అక్కడే ఉండి చక్రం తిప్పుతున్నారు. పాస్ గ్యారంటీ శిక్షణ పేరుతో పలు ప్రైవేటు విద్యాసంస్థలు ద్వారా ఏయూ దూరవిద్యా కేంద్రంలో చేరిన విద్యార్థుల వద్ద నుంచి వేల రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. పరీక్షలకు హాజరు కావాల్సిన విద్యార్థులను అనేక రకాలుగా ప్రలోభాలకు గురిచేసి వారి వద్ద నుంచి కొంత మొత్తం నగదు వసూలు చేస్తున్నారని, ఈ మొత్తం వ్యవహారంలో దూరవిద్యా కేంద్రం సిబ్బంది కొంతమంది చక్రం తిప్పుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంలో ముఖ్యంగా ఏళ్లుగా అక్కడ కొనసాగుతున్న సిబ్బంది కీలకంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. యూనివర్సిటీలోని దాదాపు అన్ని విభాగాల్లో కూడా సిబ్బంది బదిలీలు జరుగుతున్నప్పటికీ, దూరవిద్యా కేంద్రంలో అరకొర బదిలీలు మాత్రమే జరగడం ఈ అక్రమ వసూళ్లకు కారణమవుతుంది. కొన్ని మార్లు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఏయూ దూరవిద్యా కేంద్రంలోని కొంతమంది సిబ్బంది ఉన్నతాధికారుల పేర్లు కూడా చెప్పి వసూళ్లు చేయడం పరిపాటిగా మారిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వర్సిటీ ప్రస్తుత ఉన్నత అధికారులు అనేక విభాగాల్లో సిబ్బందిని బదిలీ చేస్తున్న నేపథ్యంలో ఏయూ దూరవిద్య కేంద్రంపై కూడా దృష్టి సారించి ఇక్కడ ఏళ్ల తరబడి పాతుకుపోయిన సిబ్బందిని వేరేచోటకు బదిలీ చేయాలని, తద్వారా వర్సిటీ దూర విద్యా కేంద్రం ప్రతిష్ట కాపాడాల్సిందిగా అక్కడి సిబ్బందితోపాటు పలువురు విద్యార్థులు కోరుతున్నారు.

గొప్ప సమాజ సేవకులు బండారు

విశాలాంధ్ర - సింహాచలం: గ్రేటర్ విశాఖ స్థానిక గోపాలపట్నం కళా సేవాపీఠం సారధ్యంలో స్వర్గీయ బండారు త్రినాథ్‌రావు శ్రద్ధాంజలి కార్యక్రమం జరిగింది. సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు నందవరపు సోములు బండారు త్రినాధరావు చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా సోములు మాట్లాడుతూ బండారు త్రినాధరావుకు సమాజ సేవతో పాటు మిత్రులు అంటే చాలా ఇష్టం అని, మిత్రుల ఇళ్లలో జరిగే అన్ని కార్యక్రమాలకు ఆయన తప్పనిసరిగా హాజరయ్యేవారన్నారు. అనాథలకు, అనాథాశ్రమాలకు, దివ్యాంగులకు, వృద్ధులకు చేసిన సేవలను ఈ సందర్భంగా కమిటీ సభ్యులు గుర్తు చేశారు. కార్యక్ర మంలో మల్లీశ్వరి ప్రసాద్, వల్లూరి జగదీష్ చంద్రశేఖర్, ముదపాక శివ, బి.రామకృష్ణ, నంబారు శ్రీనివాసరావు, రాబర్ట్, పోలమరశెట్టి శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

కోలాటం చిన్నారులకు చీరలు పంపిణీ

విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి 61వ వార్డు అప్పన్న కాలనీకి చెందిన చిన్నారులు కోలాటంలో తమ నైపుణ్యాలను ప్రదర్శిస్తూ పలువురిని ఆకట్టుకున్నారు. ఆ వార్డ్ టీడీపీ అధ్యక్షులు మజ్జి సోమేశ్‌ను కలిసి వారిని అభినందించి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం వారికి చీరలు పంపిణీ చేశారు. చిన్నారులు మన సాంస్కృతి సంప్రదాయాలను పెంపొందిం చేందుకు కృషి చేస్తున్నందుకు తనకెంతో ఆనందంగా ఉందని వారికి ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకు అయినా తాను ఎప్పుడూ ముందు ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఉరుకుటి పైడిరాజు, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురంలో తాగునీటి బోరు ఏర్పాటు

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలోని గొట్టిపల్లి పంచాయతీ వెంకటాపురం గ్రామంలో ఎంపీపీ నిధులతో బంగారమ్మ తల్లి గుడి వద్ద కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు ఆధ్వర్యంలో చేతి బోర్ వేయించడం జరిగింది. 30 అడుగుల్లో నీరు పడడం వలన ప్రజలు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఎంపీపీ శారద ప్రియాంకకు స్థానిక ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దొంతల అప్పలస్వామి, చుక్క పైడినాయుడు, కూటమి నాయకులు జనసేన ఆనందపురం మండల ఉపాధ్యక్షులు శివకృష్ణ, టీడీపీ నాయకులు, సుంకరి శివ, కోరాడ నాయుడు బాబు, దొంతల శ్రీరామ్, జాన అప్పలకృష్ణ, కొలగాని రమణ, తాడివాడ ప్రశాంత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మహిళల్లో క్యాన్సర్ నివారణకు కృషి చేయాలి

సీపీ డా. శంకబ్రతా బాగ్చీ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: స్త్రీలపై హింస, విధి నిర్వహణలోని మహిళా వైద్యులపై దాడులు క్షమించరానివని నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంకబ్రతా బాగ్చీ అన్నారు. మహిళా వైద్యులపై దాడులు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుం టున్నట్లు తెలిపారు. ఆదివారం వైజాగ్ కన్వెన్షన్లో ఒడిస్ట్రిటిక్స్ అండ్ గైనకాలజికల్ సొసైటీ (ఒజీఎస్వి) నిర్వహించిన ప్రసూతి, స్త్రీ వైద్యుల 56వ వార్షిక ప్రాంతీయ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. అండాశయ, గర్భాశయ క్యాన్సర్, సిసిఒడి నివారణకు ప్రసూతి, స్త్రీ వైద్యులు ప్రత్యేక చొరవచూపాలని కమిషనర్ శంకబ్రతా బాగ్చీ అన్నారు. టెలిమెడిషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాలకు వైద్య సేవల విస్తరణకు కృషి చేయాలన్నారు. ఫెడరేషన్ ఆఫ్ ఒబెస్ట్రిటిక్స్ అండ్ గైనకాలజికల్ సొసైటీస్ ఆఫ్ ఇండియా (ఎఫ్ఒజీఎస్ఐ) అధ్యక్షులు డాక్టర్ జయదీప్ మాట్లాడుతూ వైద్య చట్టాలు ప్రజలకు ఉపయోగకరంగా వుండాలన్నారు. ఒజీఎస్వి అధ్యక్షులు డాక్టర్ వైఎల్ నరసింగరావు, కార్యదర్శి డాక్టర్ కిరణ్మయి గొట్టపు మాట్లాడుతూ సదస్సు ప్రాధాన్యత, గైనకాలజికల్ సొసైటీ బాధ్యతను తెలిపారు. డాక్టర్ జీవి రామరాజు మాట్లాడుతూ ఐవిఎఫ్ నూతన వైద్యవిధానాలను వివరిం చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు వాణి, సంధ్యాదేవి, సౌమిని, గీతానందన, పద్మా వతి నాయుడు, శిరీషారాణి, విద్యారమ, రాగసుధ, మాధురి, సీనియర్ డాక్టర్లు శశిప్రభ, కృష్ణమ్మ, సుబ్బరాజు, టి.రాధ, టి.పద్మావతి, సీతారామరాజు పాల్గొన్నారు.

ఏపీ జీఎన్ఏ రాష్ట్ర కోశాధికారిగా గంగాభవాని

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ నర్సస్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారిగా టి.గంగ భవాని ఎన్నికయ్యారు. ఆదివారం విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి ఎన్నికల్లో విశాఖ జిల్లా నుంచి గంగాభవాని పోటీ చేయగా అత్యధిక మెజార్టీతో గెలిచి ఆమె ఎన్నిక కావడం విశేషం. అయితే ఇప్పటికే గంగాభవాని విశాఖ జిల్లా ఏపీజీఎన్ఏ జిల్లా అధ్యక్షురాలుగా కూడా ఇటీవల భారీ మెజార్టీతో విజయం సాధించారు. రాష్ట్రస్థాయిలో విశాఖ జిల్లా నుంచి ప్రాతినిధ్యం ఉండాలనే లక్ష్యంతో ఆమె పోటీ చేయగా కీలకమైన స్థానం లభించింది. గంగాభవాని నియామకం పట్ల విశాఖ జిల్లాకు చెందిన నర్సింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎం.ఇందిర, కార్యదర్శి జీవిఎస్ వరలక్ష్మి, కోశాధికారి వంశీ, పాలకవర్గ సభ్యులతో పాటు విశాఖ జిల్లాలోని పలు ఆసుపత్రులకు చెందిన నర్సింగ్ ఉద్యోగులు, సిబ్బంది ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గంగాభవాని మాట్లాడుతూ అన్ని జిల్లాల్లో ఉన్న నర్సింగ్ ఉద్యోగుల సమస్యలను త్వరలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్క రించేందుకు తమ వంతు బాధ్యతగా కృషి చేస్తామన్నారు.

ధరల పెరుగుదలను నియంత్రించాలి

విశాలాంధ్ర - పెదగంట్యాడ: కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ధరలు ఆకాశాన్నంటుతున్నాయని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి కసిరెడ్డి సత్యనారాయణ అన్నారు. గాజువాక మహిళా రైతు బజార్ వద్ద నిత్యావసర ధరల పెరుగుదలపై ఆదివారం కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కసిరెడ్డి సత్యనారాయణ, కెంగువ అచ్యుతరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఒకపక్క నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, మరోవక్క ప్రజలపై సుమారు 6072 కోట్ల రూపాయలు మరొక విద్యుత్ భారం మోపడానికి తయారవుతున్నారని తెలిపారు. అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచమని, ధరల పెరుగుదలను నియంత్రిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చారని మరి ప్రజలపై నవంబర్ 1 నుంచి 16 నెలల పాటు అదనపు చార్జీలు వసూలు చేయనున్నారని అన్నారు. ఇప్పటికే పెరిగిన నిత్యావసర ధరలు, పామ్ ఆయిల్, బియ్యం, కందిపప్పు, ధరలు తగ్గించాలని సామాన్య ప్రజలపై విద్యుత్తు చార్జీలు మోపద్దని డిమాండ్ చేశారు. ఈ ప్రచారంలో చినగంట్యాడ శాఖ కార్యదర్శి అప్పారి విష్ణుమూర్తి, కె.వనజాక్షి, కె.దుర్గారావు, కె.పద్మ, ఈశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ఘోర రోడ్డు ప్రమాదం: ఇద్దరు మృతి

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలోని సొంత్యాం నేషనల్ హైవే 16 గుమ్మడివానిపాలెం వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. ఆనందపురం నుండి పెందుర్తి వెళ్తున్న ఏపీ 40 డిఏ 6178 గల బైక్‌పై వేగంగా వెళుతున్న ఇద్దరు వ్యక్తులు గుమ్మడివాని పాలెం వద్ద అదే గ్రామానికి చెందిన కోరాడ చిట్టిబాబు (62) ఎప్పటిలాగే పాలు పట్టుకొని రోడ్డు దాటే క్రమంలో వెళ్తుండగా బైకు ఢీకొట్టడంతో చిట్టిబాబుతోపాటు బైక్ వెనుక కూర్చున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. డ్రైవింగ్ చేస్తున్న వ్యక్తి గాయాలతో బయటపడటంతో సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని స్థానిక ఎన్నారై హాస్పిటల్‌కి అంబులెన్స్‌లో పంపించారు. బైక్‌పై వస్తున్న వ్యక్తులు ఎన్ఏడి వద్ద ఉంటున్నారని తెలిపారు. కేసు దర్యాప్తు చేసి పూర్తిస్థాయి వివరాలు వెల్లడిస్తామని సిఐ చింత. వాసునాయుడు తెలిపారు.

స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - భీమిలి: భీమిలి చిన్నబజార్ డచ్ వీధిలో గల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ వారి కార్యాలయంలో స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ ఫ్రెండ్స్ ఎడ్యుకేషన్ సొసైటీ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎంఎంఎస్ టెస్ట్‌కు సిద్ధమవుతున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ నిమిత్తం 10000/-(పది వేల రూపాయలు) ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంనకు ఫ్రెండ్స్ అసోసియేషన్ సొసైటీ వ్యవస్థాపకులు గంటా మోహనరావు, ట్రెజరర్ బంటు అప్పారావు, ఉపాధ్యక్షులు యాగంటి రమణ, సెక్రటరీ రేఖ అప్పారావు, ఫౌండేషన్ సభ్యులు ఊడికల శ్రీనివాస రావు, ఊడికల రాంబాబు హాజరై కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ శ్రీరామ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్క విద్యార్థి ఎన్ఎంఎంఎస్ పాసై ప్రభుత్వం ఇచ్చే స్కాలర్‌షిప్‌ను 4 సంవత్సరాలపాటు ఉచితంగా పొందాలని కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ శ్రీరామ్ అన్నారు.

విశాఖ స్టేడియంలో అంతర్జాతీయ ప్రమణాలతో కూడిన వసతులు

ఏసీఏ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్

విశాలాంధ్ర - పీఎం పాలెం: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి, ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో రాష్ట్రం ప్రగతి పథంలో నడుస్తోందని, బిసిసిఐ సహకారంతో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో మరిన్ని అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లు జరిపించేందుకు కృషి చేస్తామని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. వైజాగ్ లోని ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో ఆదివారం రాష్ట్రంలోని 13 జిల్లాల క్రికెట్ అసో సియేషన్ అధ్యక్ష, కార్యదర్శులతో రెండు రోజుల సమీక్షా సమావేశం నిర్వహించారు. అలాగే వైజాగ్ స్టేడియాన్ని ఏసీఏ సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సమీక్షా సమావేశంలో ఏసీఏ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ నార్త్ జోన్ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, తూర్పు గోదావరి జిల్లాలకు చెందిన క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులతో సమావేశమై క్రికెట్ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ విశాఖ స్టేడియంలో మరిన్నీ అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లు జరిపించేందుకు అనుకూలంగా అంతర్జాతీయ ప్రమణాలతో కూడిన వసతులు కల్పిస్తామన్నారు. విజయనగరంలో ఉన్న నార్త్ జోనే క్రికెట్ అకాడమీని అప్‌గ్రెడేషన్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో ఏసీఏ కార్యదర్శి సానా సతీష్, కోశాధికారి దండమూడి శ్రీనివాస్, పలు జిల్లాల క్రికెట్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

రూ.28 కోట్లతో కేజీహెచ్ క్యాన్సర్ విభాగం ఆధునీకరణ

కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద



విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: స్థానిక కింగ్ జార్జి ఆసు పత్రిలో క్యాన్సర్ రోగులకు ఉచిత వైద్య చికిత్సను అందజేస్తున్నామని ఇందులో భాగంగా క్యాన్సర్ విభాగాన్ని ఆధునీ కరించినట్లు కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.శివానంద తెలిపారు. ఆదివారం 30వ వార్డు సాలిపేట కమ్యూనిటీ హాల్లో చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటు చేసిన రొమ్ము క్యాన్సర్ అవగాహన శిబిరాన్ని ఉద్దేశించి డాక్టర్ శివానంద్ మాట్లాడారు. కేజీహెచ్‌లోని క్యాన్సర్ విభాగంలో 28 కోట్ల రూపాయల వ్యయంతో అధునాతన సాంకేతిక పరికరాలు సి.టి సిము లెటర్, బ్రాకీ థెరపీ, లినాక్ మెషిన్లను సమ కూర్చుకోగలి గినట్లు చెప్పారు. దీని సాయంతో క్యాన్సర్ వ్యాధికి మెరుగైన చికిత్సను అందజేస్తు న్నామని ఐదు నుండి పది లక్షల రూపాయలు ఖర్చు కాగల వైద్యంకు ఆసుపత్రిలో ఉచిత చికిత్స అందజేస్తున్నామని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రొమ్ము క్యాన్సర్‌ను మొదటి లేదా రెండో దశలో గుర్తించి నట్లయితే వ్యాధి పూర్తిగా నయం కానుందని చెప్పారు. చైతన్య స్రవంతి వాలంటీర్లు పాఠశాలల్లో అవగాహనా శిబిరాలు ఏర్పాటు చేసి రొమ్ము క్యాన్సర్‌పై పిల్లలకి చైతన్యం కల్పించాలని కోరారు. రొమ్ముల్లో గడ్డలు ఏర్పడిన సందర్భంలో నొప్పి ఉన్నా లేకపోయినా మెమోగ్రామ్ పరీక్ష చేయించుకున్నట్లైతే వ్యాధి నిర్ధారణ కానుందని తెలిపారు. అక్కచెల్లెళ్ల కోసం త్వరలో రొమ్ము క్యాన్సర్ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తామని దీన్ని మహిళలు వినియోగించు కోవాలని కోరారు. కేజీహెచ్ క్యాన్సర్ విభాగం హెడ్ డాక్టర్ పాండురంగ కుమారి మాట్లాడుతూ ఆసుపత్రిలో రోగులకు విరివిగా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తూ వ్యాధిని నిర్ధారి స్తున్నామని క్యాన్సర్ నాలుగు స్టేజీల్లో ఉంటుందని మొదటి రెండు దశల్లో వ్యాధిని గుర్తిస్తే నయం అవుతుందన్నారు. మహిళలు ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా రొమ్ముల్లో గడ్డలు ఏర్పడిన సందర్భంలో పరీక్షలు చేయించుకోవాలని కోరారు. చైతన్య స్రవంతి సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షిరీనా రహమాన్ మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా వివిధ వ్యాధులపై ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ప్రజలకు నిస్వార్థమైన సేవలు అందిస్తున్నామని చెప్పారు. ఎయిడ్స్, థైరాయిడ్ రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన శిబిరాలు ఏర్పాటు చేసామని అనుమానం వస్తే మహిళలు ఏమాత్రం అశ్రద్ధ వహించకుండా స్క్రీనింగ్ చేసుకున్నట్లయితే వ్యాధి నిర్ధారణ అవుతుందని అందుకు తగిన చికిత్స ఉంటుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. రొమ్ము క్యాన్సర్‌ను నిర్లక్ష్యం చేయరాదని ప్రతీ ఏటా అక్టోబర్ నెలలో ఈ క్యాన్సర్‌పై మహిళల్లో అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రొమ్ము క్యాన్సర్ లక్షణాల బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో చైతన్య స్రవంతి ప్రతినిధులు విజయ, రుకీయబాను, శారద, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

shubham

శుభం హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

కార్పొరేట్ కార్యాలయం: 425, ఉద్యోగ్ విహార్, ఫేజ్-4, గుర్గావ్-122015 (హర్యానా)
ఫోన్: 0124-4212530/31/32, ఇ-మెయిల్: customercare@shubham.co, వెబ్‌సైట్: www.shubham.co

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్
ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (ఇకమీదట 'చట్టం'గా పిలుచునది) యొక్క సెక్షన్ 13(2) కింద నోటీసు

రిజిస్టర్డ్ కార్యాలయం 608-609, 6వ అంతస్తు, బ్లాక్-సి, అన్సాల్ ఇంపీరియల్ టవర్, కమ్యూనిటీ సెంటర్, నరైనా విహార్, న్యూఢిల్లీ-110028 నందు కలిగియున్న సెక్యూర్డ్ క్రెడిటార్ శుభం హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ఇకమీదట 'ఎస్‌హెచ్‌డిఎఫ్‌సిఎల్'గా పిలుచునది) ద్వారా మీ రుణ ఖాతా ఎన్‌పీఏ (నిరర్థక ఆస్తి)గా ప్రకటించబడినదని మీ దృష్టికి తీసుకురావడమైనది. మరియు ఎస్‌హెచ్‌డిఎఫ్‌సిఎల్‌కి మీరు రుణం యొక్క మొత్తం మొత్తం బకాయిలు చెల్లించవలసి ఉంటుంది. మీరు యాదృచ్ఛిక ఖర్చులు, వ్యయం, ఛార్జీలు మొదలైనవాటితో పాటు కింద పేర్కొన్న మొత్తంపై ఒప్పంద రేటుతో భవిష్యత్ వడ్డీని కూడా చెల్లించవలసి ఉంటుంది. కావున, ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు ఎస్‌హెచ్‌డిఎఫ్‌సిఎల్‌కి మీ బకాయిలను పూర్తిగా చెల్లించవలసిందిగా మేము మీకు పిలుపునివ్వడమైనది. విఫలమైతే, చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం అధికారాన్ని వినియోగించుకోవడానికి ఎస్‌హెచ్‌డిఎఫ్‌సిఎల్‌కి అధికారం ఉంటుంది. రుణగ్రహీతలు మరియు హామీగా పెట్టిన ఆస్తుల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: -

క్ర. సం.	లోన్ ఎకౌంట్ నం./రుణగ్రహీత(లు) పేరు	రుణగ్రహీత చిరునామా	డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం	హామీగా పెట్టిన ఆస్తి
1	రుణఖాతాసంఖ్య: 0VPM2306000005064798 యెన్ని యోగీశ్వరరావు, యెన్ని లక్ష్మి	20-28-1, పెద గంట్యాడ గాజువాక గుడి దగ్గర, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్-530044	22-10-2024 & రూ.27,64,351/-	ఫ్లాట్ నం.5, రెండవ అంతస్తు, జాబిల్లి రెసిడెన్సీ, సర్వే నం.ఎస్219/5,8,9 మరియు 14, ప్లాట్ నం.112, డి.నం.27-4-70/4, అసెస్‌మెంట్ నం.1086367096, ఎస్‌సి నం.1705, కర్నవాని పాలెం లేఅవుట్, కణితి గ్రామం, గాజువాక, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530026

ప్రదేశము: గుర్గావ్
తేదీ: 26.10.2024

అధీకృత అధికారి,
శుభం హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్